ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 25 మార్చి, 2024 | పేజీలు : 5



పోలీసుల తనిఖీల్లో నగదు పట్టివేత

3లో



ధాన్యం కేంద్రాలు లేక రైతులకు ఇబ్బందులు



మెయిన్‌లో

బిఆర్ఎస్ హయాంలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం

# విద్యార్థులుగా గురువుల మన్నన పొందాలి

స్నేహానికి మించింది లోకంలో లేదు

ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** స్నేహానికి మించింది లోకాన ఏదీ లేదన్నది వాస్తవమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో 1997 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం భువనగిరి హోటల్ వివేరాలో ఆదివారం జరిగింది. ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన బీర్ల అయిలయ్య మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో చదివే మూ డు సంవత్సరాల స్నేహానికి అత్యంత ప్రాధాన్యత ఉందని భవిష్యత్తు నిర్ధారణకు ఆ సమయంలోనే బాటలు వేసుకుంటామని అన్నారు. ప్రజాప్రతినిధిగా ఎంపిక కావడంలో విద్యను భోధించిన గురువులు, తోటి మిత్రుల ప్రోద్బలం ఎంతో ఉందని అన్నారు. ప్రజాసేవలో తనకంటూ గుర్తింపు రావడానికి మిత్రులు చేసిన సహకారం మరువలేనని,స్నేహానికి మించింది ఏదీ లేదన్నారు.తనకు పదవి ముఖ్యం కాదని భాధ్యతతో సేవ చేయడమే తన లక్ష్యంగా నిర్ణయించుకున్నానని తను చేసే పనులకు తెలంగాణలో గుర్తింపు వచ్చే విధంగా కష్టపడతా అని చెప్పారు..కొంతమంది మన తోటి విద్యార్థులు చనిపోవడం భాదాకరమని భవిష్యత్తులో కుటుంబ సమేతంగా అందరం అన్యోన్యంగా ఆత్మీయ సమావేశం నిర్వహించుకుందామని చెప్పారు.తనకు సంపాదన ముఖ్యం కాదని ప్రజల సమస్యలను పరిష్కరించడమే ముఖ్యమని భగవంతుడు ఆర్ధికంగా తనకు ఇవ్వాల్సింది ఇచ్చాడని తన వేతనాన్ని నియోజకవర్గ ప్రజలకు ఖర్చుపెడుతున్నానని వివరించారు.విద్యార్ధి దశలో తనకు విద్యాబుద్ధులు నేర్పి నేడు ఈ స్దాయి కి చేరడానికి కృషి చేసిన గురువులకు బాల్య మిత్రులకు మరొకసారి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.కార్యక్రమం లో ఆనాటి ఉపాధ్యాయులు,1997 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఉన్నారు.



మెయిన్‌లో

## కోడ్ కూసినా తొలగని ఫ్లెక్సీలు

*జిల్లా కేంద్రంలో విచ్చల విడిగా కనిపిస్తున్న వైనం*

ఎదుటివారిని ఇబ్బంది కలిగించకుండా

## హోలీ పండుగ జరుపుకోవాలి

సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే



**ప్రజాపక్షం/సూర్యాపేట(టౌన్):** సూర్యాపేట జిల్లా ప్రజలు ఎదు టి వారిని ఏలాంటి ఇబ్బందులు కలిగించకుండా హోలి పండుగను కలిసిమెలసి ఉత్సవంగా జరుపుకోవాలని జిల్లా ఎస్‌పి రాహుల్ హె గ్డే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగవేళ ప్రార్ధన మం దిరాల వద్ద రంగులు చల్లవద్దని, నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని, మోటారు వాహనాలను స్పీడుగా నడపవద్దని యువకులను సూచించారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు పండుగవేళ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దన్నారు. అనంతరం జిల్లా ప్రజలకు హోలి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## టెట్ ఎగ్జామ్ ఫీజులు వెంటనే తగ్గించాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన టెట్ ఎగ్జామ్ ఫీజులను వెంటనే తగ్గించాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమార్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మంది నిరుద్యోగ టీచర్, డీఎస్సీ అభ్యర్థులు ఉన్నారు. గతంలో టెట్ పరీక్షలకు సంబంధించి పేపర్ వన్‌కి రూ.200, పేపర్ 2కి రూ.200 మొత్తం రూ.400 మాత్రమే ఉండేవి కానీ ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫీజులను రెండు పేపర్లకు కలిపి రూ.1600లకు భారీగా పెంచారని, ఇలా పెంచడం బాధాకరమన్నారు. భారీగా పెంచిన టెట్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించి అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, సహాయ కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు శివ, కృష్ణ, శివ, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ గ్రహీత అశోక్‌కు ఘన సన్మానం



ప్రజాపక్షం/ రామన్నపేట: మండలంలోని బోగారం గ్రామానికి చెందిన డాక్టరేట గ్రహీత నకిరేకంటి అశోక్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తమతోపాటు అంగవైకల్యం సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో తనవంతుగా భూమిక పోషించడం జరిగిందని, తమ మిత్రుడికి డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని తెలంగాణ ఉద్యమకారులు బొడ్డుపల్లి లింగయ్య, ఎండి.ఇమామ్‌లు అశోక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నాతోటి ఉద్యమ సహచర నాయకులు నన్ను సన్మానించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో గండూరి వెంకటేశ్వర్లు, మేడి మల్లేశం, మేడి నవీన్, మేడి మచ్చగిరి, ఏర్పుల సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఒలంపియాడ్‌లో తేజ విద్యాలయ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/కోదాడరూరల్‌: టెరీ( ది ఎనర్జీ రిసోర్స్ ఆఫ్ ఇండియా), కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం గ్రీన్ ఒలంపియాడ్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. గత సంవత్సరం నవంబర్ 2న నిర్వహించిన గ్రీన్ ఒలంపియాడ్ పోటీలకు సంబంధించిన



ఫలితాలను టెరీ వారు ఆదివారం ప్రకటించారు.కోదాడ తేజ విద్యాలయానికి చెందిన విద్యార్థులు 15 మంది వందలోపు ర్యాంకులు సాధించగా, లెవల్ 1 పరీక్షలో 5వ తరగతి విద్యార్థిని ఓరుగంటి లక్ష్మి దీపిక ప్రథమ ర్యాంకు సాధించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ సరాసరిలో తెలంగాణ రాష్ట్రం నుండి తేజ విద్యాలయం ప్రథమ స్థానంలో నిలిచింది.మంచిప్రతిభ చూపిన 5,6,7,8,9 తరగతులకు చెందిన విద్యార్థులైన నిరంజన,వీక్ష,సహస్ర,హాసిని, నితీశ్ రాజ్, యూఫ్రెన్,శ్రేష్ఠ, భవజ్ఞ,శ్రీమన,రేఖశ్రీ,అశ్రిత, జశ్వంత్,వరలక్ష్మి ,జీవన్‌లు ఉత్తమ్ మార్కులతో వందలోపు ర్యాంకులు సాధించారు. వీరికి ప్రతిభా ధృవపత్రాలను అందచేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



ప్రజాపక్షం/ రామన్నపేట: మండలంలోని బోగారం గ్రామానికి చెందిన జెల్లా ఆండాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్‌గౌడ్ మృతురాలి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయంగా స్థానికుల ద్వారా అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భర్త గోగు సత్తయ్యయాదవ్, మాజీ సర్పంచ్‌లు గంపల రామచంద్రరెడ్డి, రాపోలు బలరాం, కూనూరు రాజు, కడారి దేవుడు, రచ్చ ఆనంద్, జెల్ల యాదగిరి, జెల్లా శ్రీనివాస్, కందగట్ల రాహుల్, రఘురాములు, పాండు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాపక్షం/తుర్కపల్లి: మండలంలోని రుస్థాపురం గ్రామంలో భువనగిరి ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 106వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ గ్రామ ప్రజలకు బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు గురించి వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని తీసుకోవలసిన తగు జాగ్రత్తలను కూడా గ్రామ ప్రజలకు వివరించారు. ఈ వైద్య శిబిరం నందు బిపి, షుగర్, ఎముకల దృఢత్వం, నరాల బలహీనత మొదలగు వాటికి సంబంధించిన పరీక్షలను నిర్వహించి గ్రామ ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా అశ్లేష, ఆసుపత్రి సిబ్బంది,



గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులు భయం వీడాలి

ప్రజాపక్షం/సూర్యాపేట(రూరల్‌): క్షయ వ్యాధిగ్రస్తులు భయం వీడి ముందుకు వచ్చి చికిత్స తీసుకుంటే వ్యాధినీ పూర్తిగా నివారించవచ్చని వెన్నెల ఆసుపత్రి డాక్టర్ మామిడి నరేష్, మాజీ ఐఎంఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ రమేష్ చంద్రలు అన్నారు. ఆదివారం క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు మిని ట్యాంక్‌బండ్‌లో 2కే మర్తన్ రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై భయం వీడి పరీక్షలకు ముందుకు రావాలని చెప్పారు. ఆరు నెలల కోర్సు తప్పకుండా వాడితో వ్యాధి నివారణకు అవకాశం ఉందన్నారు. క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అక్షర స్కూల్, ఎంఎం స్కూల్, మాంటిస్సోరీ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్ దయాకర్, సిబ్బంది నాగరాజు, రవి, శివ, నజీర్, శ్రీకాంత్, చైతన్య, సాయి తదితరులు పాల్గొన్నారు.




## కుమ్మరులను ప్రభుత్వం గుర్తించాలి



ప్రజాపక్షం/తుర్కపల్లి: అన్ని రకాలుగా వ్యవస్థలో వెనకపడ్డ కుమ్మర్ల కులాన్ని ప్రభుత్వం గుర్తించాలని, కుమ్మర కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని లక్ష్మి నరసింహస్వామి కుమ్మర శాలివాహన సంఘం మండల కమిటీ అధ్యక్షుడు జీవిలికపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని జెఎం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుమ్మర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అన్నిరంగాల్లో వెనకపడ్డ కుమ్మర్ల కులాన్ని గుర్తించి, కుమ్మర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను రాజకీయాలకు తమను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో తమ కులానికి గుర్తింపు లేదని, కులవృత్తిని నమ్ముకొంటు జీవనం కొనసాగిస్తున్న కుమ్మర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రంలో కుమ్మర్ల కులసంఘం భవనానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా సుమారు 200 మంది ఈ సమావేశానికి హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవిలికపల్లి శ్రీనివాస్, దేవరుప్పుల ఐలయ్య, మల్లేష్, జాగిల్లాపురం సత్యనారాయణ, నాగాయపల్లి శివరాములు, కొలనుపాక కొండల్, తీగుళ్ల బాలక్రిష్ణ, రేణికుంటా భాస్కర్, ఇంద్రపాల కృష్ణ, రాములు, ఆనంద్, కరుణాకర్, రామచంద్రయ్య, కొలనుపాక బాల్ రాజ్, అరవింద్, సత్యనారాయణ, శ్రీశైలం, ఆగయ్య, రాజయ్య, బాలక్రిష్ణ, దశరథ, రవి, రాములు, నర్సింహులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్‌ఏ సంతాపం

ప్రజాపక్షం/భువనగిరి: భువనగిరి పట్టణంలో చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ తాడూరి చంద్రయ్య గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. ఆదివారం భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్లా శేఖర్ రెడ్డి చంద్రయ్య మృతదేవం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ జడలు అమరేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, అబ్బగాని వెంకట్, ఇట్టబోయిన గోపాల్, చేన్న మహేష్, తాడూరి



బిక్షపతి, తాడం రాజశేఖర్, సుభాష్, గాదే శ్రీనివాస్, నాగరాజు, శివ, కాజం, రహీం, అంజద్, నితీష్, సూరజ్, ఇండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాల స్వామి కల్యాణం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌: పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఫాల్గుణమాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం వేణుగోపాలస్వామివారికి కళ్యాణం వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రాతఃకాలంలో ఉదయ దేవరులైన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారిని మండపంలో అధిష్టింపచేసి కళ్యాణతంతును వేదోక్తంగా అర్చకులు నిర్వహించారు.గాంధీపార్కు ,కనకదుర్గా దేవాలయం మీదుగా ఆలయం వద్దకు మేళతాళాలత ,హరినామ సంకీర్తనలతో పల్లకిసేవ నిర్వహించారు. అనంతరం సీతా లక్ష్మ సమేత రామచంద్ర స్వామిని,గోదాదేవిని అధిష్టింపజేసారు.కంకణధారణ చేసి స్వామివారి, అమ్మవారి శిరస్సున జీలకర్రను అలంకరింపజేశారు.వేణుగోపాలస్వామి ఆలయ విశ్రాంత ప్రధాన అర్చకులు,వైఖానస ఆగమశాస్త్ర నిర్వాహకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి నరిగిరినాథుని రాఘవాచార్యులు రాజ్యలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవాన్ని స్వయంగా నిర్వహించారు.ప్రధాన దేవాలయ గర్భాలయ ద్వారాలు ఇత్తడి తొడుగులను చేయించి బహు కరించారు.ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి దాతలను పట్టువస్త్రాలతో, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు నరసింహాచార్యులు, రంగభట్టాచార్యులు, భాస్కరాచార్యులు, మురళికృష్ణమాచార్యులు, యాగ్నికులుమోహన కృష్ణమాచార్యులు, స్థానాచార్యులు దామోదరచార్యులు, రామకృష్ణమాచార్యులు, జగన్నాథచార్యులు, భక్తులు సూర్యప్రకాష్‌రావు, అశోక్ పాల్గొన్నారు.

## బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం

ప్రజాపక్షం/చండూరుః భారతీయ యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడుగా చండూరు పట్టణానికి చెందిన సోమ శంకర్ నియమితులైయారు. ఆదివారం బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ చేతుల మీదుగా తమ నియామక పత్రంను అందుకున్నారు. ఈ సందర్భంగా సోమ శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో బిజెవైఎం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పార్టీ నాయకులతో కలిసి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా సమాజంలో యువకులు ఎదుర్కొటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ్మా,బిజెపి చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్,బిజెపి చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు,పార్టీ జిల్లా నాయకులు కోమటి వీరేశం, బిజెవైఎం రాష్ట్ర నాయకులు భూత రాజు శ్రీహరి,బోడ ఆంజనేయులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రామిరెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు



**ప్రజాపక్షం/మునగాల:** కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు పల్లె రామిరెడ్డి శనివారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడం కాంగ్రెస్‌పార్టీకి తీరనిలోటని మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చి పాపయ్య లు అన్నారు. శనివారం మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో ఆయన నివాసంలో మృతదేహానికి పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె రామిరెడ్డి చిన్నతనం నుండే కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొని ప్రజలను, కార్యకర్తలను కలుపుకుని పనిచేసేవాడని, నారాయణగూడెం గ్రామానికి బిటిరోడ్డు వేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటన్నారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యలక నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల జానకిరెడ్డి, భీంపంగు శంకర్, సారెడ్డి నరేష్‌రెడ్డి, సంజీవరావు, చింతకాయల ఉపేందర్, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సొంపంగు గోపి, సాయి, దున్న శ్రీనివాస్, ఏపూరి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** పట్టణంలోని బేతెస్థ చర్చిలో ఆదివారం ఘనంగా మట్టల ఆదివారం పండుగ వేడుకలను క్రైస్తవులు ఘనంగానిర్వహించుకున్నారు. ఈసందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషఫ్ దుర్గ ప్రభాకర్‌కరుణశ్రీ ల ఆధ్వర్యంలో సుమారు వేయి మంది క్రైస్తవులతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆయన క్రైస్తవులనుద్దేశించి మాట్లాడుతూ మట్టల ఆదివారం పండుగ అనేది క్రిస్టియన్ కదిలే విందు ఇది ఈస్టర్ ముందు ఆదివారం వస్తుందని, ఈ విందు బెరూసలెంలోకి క్రిస్తు విజయవంతమైన ప్రవేశాన్ని జ్ఞాపకం చేస్తుందని అన్నారు. చాల ప్రార్ధన మందిరాలలో పామ్ సండే అనేది తాటికొమ్ములను, ఈత కొమ్మలు, ఖర్జుర కొమ్మలు ద్వారా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతెస్థ మినిస్ట్రీస్ డైరెక్టర్ కరుణశ్రీ, ఫాస్టర్ కొమ్ము హోసన్నా, వల్లపట్ల దయానంద్, ఆదిమల్ల బాబు, దైదా రవి, డపుకు మల్లయ్య, యేసుపాధం, కత్తుల సుధాకర్, మామిడి కిరణ్, అబ్రహం, పేతురు, మామిడి జానయ్య, ఉపేందర్, బొంత రాజు, దావీద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల తనిఖీలో నగదు పట్టివేత




**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లాలో ఎన్నికల కోడ్ నేపద్యంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక కొత్తబస్టాండ్ సమీపంలో హైద్రాబాద్ నుండి విజయవాడకు వెళ్తున్న కారును తనిఖీ చేయగా అందులో ప్రయాణిస్తున్న వారి వద్ద ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా రూ. 56,650లు ఉండగా వాటిని పోలీసులు స్వాదినం చేసుకున్నారు. సదరు వ్యక్తికి నోటీసు జారిచేసినట్లు ఎస్సై జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వార్షికకల్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** మండలంలోని తొగర్రాయి గ్రామంలో వేంచేసియున్న ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామివారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారికి నవకలశస్థాపనం, పంచామృతాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావాచనం, 9 కలశాలతో పంచామృతాలు,పవిత్ర నదిజలాలు, సుగంధ ద్రవ్యాలు నింపి స్వామివారికి ఉత్సవమూర్తులకు మూలమూర్తులకు అభిషేకం జరిపారు.వేదపండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ అచార్య, దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధన ఆచార్య,గ్రామ పురోహితులు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకం తరువాత స్వామివారికి ఆలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావుజ్యోతి దంపతులు నూతన పట్టువస్త్రాలు సమర్పించార. సాయంత్రం ధీక్షాదారణ, అంకురార్పణ, ధ్వజపట ఆదివాసము, తీర్ధ ప్రసాదాల వినియోగం జరిగింది. హోలీ పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం రాత్రి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్, ధర్మకర్తలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావుసంధ్యా, నందుల శాస్త్రి, హనుమంతరావు, శ్రీధర్, లక్ష్మీ నరసింహారావు, ఏడుకొండలు, సింగరయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా మ్రాను కొమ్మల ఆదివారం



**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసఫ్ చర్చిలో గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మ్రాను కొమ్మల ఆదివారం వేడుకలు అత్యంత వైభవంగా జరిపారు . ఈ సందర్భంగా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మొదట యేసు క్రీస్తు శిలువతో పాటు భక్తులు కొబ్బరి ఆకులు పట్టుకుని భక్తి గీతాలు అలపిస్తూ దేవాలయం చుట్టూ హోసాన్న స్వామికి సతతం అంటూ పాట పడుతూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.తరువాత చర్చి పారిష్ ఫాథర్ రెవరెండ్ మధు బైబిల్ వాక్యాన్ని ఉపదేశిస్తూ యేసు క్రీస్తు పునరుద్దాన గురించి ఆధ్యాత్మిక ప్రసంగంచేస్తూ యేసు ప్రభువు జేరుసలేం పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినపుడు అక్కడి ప్రజలు యేసు ప్రభువును గాడిదపై తీసుకుని వస్తూ పెద్దఎత్తున వివిధ రకాల చెట్ల కొమ్మలతో ఘన స్వాగతం పలకడాన్నే క్రైస్తవులు మ్రను కొమ్మల పండుగగా ఆచరిస్తారని వారు తెలిపారు.ఈ పండగను గుడ్ ఫ్రైడేకు ముందు ఆదివారం జరుపుకొంటారు .ఈ వారాన్ని పరిశుద్ధ వారంగా పరిగణిస్తారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు అంతయ్య,బోనాల ఫ్రాన్సిస్, దేవరెడ్డి సిస్టర్ అన్నమ్మ బాలట్రీజా,క్లారా పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

**ప్రజాపక్షం/చింతలపాలెం(మేళ్లచెర్వు):** హత్యాయత్నం కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు మేళ్లచెర్వు ఎస్ఐ పరమేష్ ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 19న సాయంత్రం మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో ఏ1 ఫంక్చర్ షాపు వద్ద చింతలపాలెం మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన షేక్ షంసీర్ కూర్చొని ఉండగా మేళ్లచెర్వు మండల కేంద్రానికి చెందిన గోపిశెట్టి శంకర్ అనే అతను భూ తగదాలు, తన భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానంతో షంసీర్‌ను ఎలాగైనా చంపాలనే ఉద్ధేశంతో గొడ్డలితో దాడిచేసి గాయపరిచాడు. పోలీస్ వారి విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకోగా నిందితుడు గోపిశెట్టి శంకర్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు.ఈ కేసును చేధించిన కోదాడ రూరల్ సిఐ రజితరెడ్డి, మేళ్లచెర్వు ఎస్ఐ పరమేష్, హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ గోపయ్యలను జిల్లా ఎస్‌పి అభినందించారు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన గుత్తా

**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని, వినూత్నంగా పునఃప్రారంభమయ్యే ప్రకృతి కాల చక్రానికి హోలీ పండుగ స్వాగతం పలుకుతుందని ఆయన అన్నారు. హోలీ పండుగ నేపథ్యంలో పల్లెలన్ని వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుళ్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని ఆయన చెప్పారు. ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.



## మాధవరంలో ఇఫ్తార్‌విందు



**ప్రజాపక్షం/మునగాల:** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని ముస్లీం మైనార్టీ నాయకులు ఎస్‌కె సైదా అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన చిక్కుళ్ల శేఖర్ తన సొంత ఖర్చులతో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు సదరు సైదా, హుస్సేన్, బజ్జులు, బొజ్జుమియా కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిగాయత్రి పాఠశాల వార్షికోత్సవం





**ప్రజాపక్షం/మునగాల:** నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదిగి తల్లి దండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని సాయిగాయత్రి పాఠశాల కరస్పాండెంట్ అర్వపల్లి శంకర్ అన్నారు. శనివారం రాత్రి పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుండే చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ముందుండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రణబోతు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు గోపాలరావు, ఆంజయ్య, భార్గవి, ఝాన్సీ, అంజలి, స్వర్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విప్లవ యువ కిశోరాలు



**ప్రజాపక్షం/కోదాడ:** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ యువకిశోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవులని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు.ఆదివారం పట్టణ పరిధిలోని కొమరబడంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్‌ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వత్తులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉదయగిరి మాట్లాడుతూ భగత్‌సింగ్ భరతమాత స్వేచ్ఛ సంకేళ్లను తెంచి 23 సంవత్సరాల చిన్న వయస్సులోనే చిరునవ్వుతో ఉరి కొయ్యలు ముద్దాడి పోరాటస్ఫూర్తిని రగిలించిన అరుణతార అని కొనియాడారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతవనిలో నేటికి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమైయ్యాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక మతోన్మాద ఫాసిస్ట్ విధానాలపై భగత్‌సింగ్ అందించిన స్ఫూర్తితో పోరాడాలన్నారు. కార్యక్రమంలో మద్దెల వెంకన్న,ప్రతాప్,కామల్ల సైదులు,జానయ్య,మద్దెల అశోక్, రాజారావు, అనంతరావు, శంకర్,బుచ్చిబాబు, శ్రీను, సింహాద్రి,నరేష్, రవి పాల్గొన్నారు.

## గౌడ ఐక్య సాధన సమితి కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ఆలేరు :** కొలనుపాక గౌడ ఐక్య సాధన సమితి కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భీమగోని సంతోష్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా కోటగిరి సత్యం గౌడ్, ఉపాధ్యక్షులుగా భీమగొని చేతన్ గౌడ్, మడిపల్లి నర్సింలు గౌడ్, బండపల్లి మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆరే పాండు గౌడ్, కోశాధికారిగా దూడల సాగర్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా మిట్టపల్లి భాస్కర్ గౌడ్, మాసాపేట రాజు గౌడ్, ముఖ్య సలహాదారులుగా బైరి రమేష్ గౌడ్, దూడల భాగయ్య గౌడ్, బైరి కాలేంధర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మిట్టపల్లి వీరస్వామి గౌడ్, అరె బాలరాజు గౌడ్, అబ్బగోని సుధాకర్ గౌడ్, మాసాపేట సుభాష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్




**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల శ్రీనివాసు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు పాశం భాస్కర్ వారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో కామెడీగారి కృష్ణ, బందెల సుభాష్, తునికి దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎకు సన్మానం



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోటగిరి జయమ్మ ఆదివారం ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఉట్కూరు సురేష్, పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి శ్రీధర్, సుధీర్ రెడ్డి, గాజుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ పైపులు, మోటర్ మంజూరు చేసిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల మహ్మదాబాద్ గ్రామంలో మంచినీటి కోసం బోర్ పైపులు, మోటర్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిధుల నుండి మంజూరు చేశారు. కాంగ్రెస్ మండల నాయకులు మునగాల రమణా రెడ్డి ఆధ్వర్యంలో బోర్ ఫిట్టింగ్ చేశారు. మహ్మదాబాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్, మునగాల సత్తిరెడ్డి, గుత్త రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునగాల గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లబోతు చైతన్య యాదవ్, ముత్యాల అంజయ్య, ముత్యాల చంద్రయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం పండుగ

**ప్రజాపక్షం/ చివ్వేంల:** మట్టల ఆదివారం పండుగను బెరూసలేంలో క్రీస్తు విజయవంతమైన ప్రవేశాన్ని జ్ఞాపకం చేస్తుందని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బేతెస్థ మినిస్ట్రిస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్‌కరుణశ్రీ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాంశీంపేటలోని బేతెస్థ చర్చిలో మట్టల ఆదివారం పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫామ్ సండే చర్చిలో పిలవబడే విధంగా జెరూసలేంలోకి ప్రభువు ప్రవేశం, ప్రార్థనా సంవత్సరంలోని పన్నెండు గొప్ప విందులలో ఒకటని పేర్కొన్నారు. చర్చిలలో మట్టల ఆదివారం పండుగ సందర్భంగా తాటి, ఈత, ఖార్జుర కొమ్మలతో ఆశీర్వచనం చేయడంతో పాటు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతెస్థ మినిస్ట్రిస్ డైరెక్టర్ దుర్గం కరుణశ్రీ, పాస్టర్ల్ కొమ్ము హోసన్నా, వల్లపట్ల దయానంద్, ఆదిమల్ల బాబు, దైద రవి, డపుకు మల్లయ్య,యడవెల్లి యేసుపాదం, కత్తుల సుధాకర్, మామిడి కిరణ్, అబ్రహము, పేతురు, మామిడి జానయ్య, ఉపేందర్, బొంత రాజు, దామీదు, కుంచం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో వివిధ పార్టీల నుండి చేరికలు



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని మోరిపిరాల గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాధ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిసానమోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ, యువ మోర్చ మండల అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, లోడి మహేష్‌లు పాల్గొన్నారు. పార్టీలో చేరిన నాయకులు బండ రాములు, ముప్పిడి మహేష్, పుట్టల వెంకటయ్య, ముప్పిడి ప్రవీణ్, గంగారాం సాయికుమార్, ముప్పిడి అనిల్, ముప్పిడి అఖిల్, పడకంటి కుమార్, వడపర్తి ఉప్పలా చారి, ముప్పిడి తనీష్, ముప్పిడి సాయి కిరణ్, మల్లెపూల సైదులు, యాస మహేష్, కొమ్మిడి రఘుపతి రెడ్డి ఉన్నారు.

## సందీప్ మరణం బాధాకరం



**ప్రజాపక్షం/సూర్యాపేట(రూరల్):** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్‌సైదమ్మల కుమారుడు మేకనబోయిన సందీప్ అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటిలో పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెంలో మేకనబోయిన సందీప్ దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శేఖర్, సైదమ్మలు ప్రజా సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. 30 సంవత్సరాలకు వచ్చిన కుమారుడు ప్రయోజకుడయ్యే దశలో అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. సందీప్ ఆత్మకుశాంతిచేకురాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు కెఎన్ ఆశలత, నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు ఏకలక్ష్మి, కొప్పుల రజిత, కందగట్ల అనంత ప్రకాష్, రాంబాబు, నాగేశ్వర్ రావు, మందడి రామ్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ :** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సుధీర్ఘ కాలంగా స్వీపర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న, మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి యాదయ్య(మీసాల) అనారోగ్యంతో శనివారం సాయంత్రం మృతి చెందారు. వారి పార్థీవ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పూలమాలలు వేసి నివాళులు నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.5000ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి యాస అంజమ్మ, రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండెగానీ ఐలయ్య, పట్టణ అద్యక్షులు పోతగాని మల్లేశం, రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, నాయకులు కొండపల్లి ముత్యాలు, జన్నాయికోడె యుగేందర్, రంగ శ్రీను, దేవరకొండ రాము, కోరే మల్లేష్, చెరుకు శ్రీను, రాగటి సత్యనారయణ, ఎలగందుల శ్రీను, గుండెగానీ కిరణ్, లోడి నిఖిల్, తొండల అనిల్, ఏలెందర్, సత్తయ్య, శ్రీకాంత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంటల పొలాల పరిశీలన

**ప్రజాపక్షం/ రామన్నపేట:** బీజేపీ కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు గుండాల అంజయ్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో నీటి ఎద్దడితో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించారు. రైతులకు ధైర్యం కల్పిస్తూ పంటలకు నష్ట పరిహారంగా ఎకరానికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందించాలని, అదేవిధంగా తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఎన్నం శివకుమార్, నాయకులు ఏలె చంద్రశేఖర్, నకిరేకంటి మొగులయ్య, తెల్సూరి రాములు, బత్తుల జంగయ్యగౌడ్, తాటిపాముల శివకృష్ణ, కొప్పుల యాదిరెడ్డి, దూడల భిక్షం, వనం అంజయ్య, వెంకటేశం, దుర్గయ్య, జంగిలి సత్యనారాయణ, రైతులు ఇప్పపొండు, బద్దుల కుమార్, రమేష్, సంజీవరెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.
ఫోటోరైటప్: ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా అంజయ్య, వెంకటేష్

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట పట్టణానికి చెందిన వనం అంజయ్య, దావనూరి వెంకటేష్‌లు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, సహకరించిన ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణగౌడ్, పట్టణ అధ్యక్షుడు పల్లపు దుర్గయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా భరత్



**ప్రజాపక్షం/వేములపల్లి:** బిజెపి కీలక విభాగమైన భారతీయ జనతా యువ మోర్చా (బిజెవైఎమ్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెదమాం భరత్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన పెదమాం భరత్ బాల్యం నుంచి స్వయంసేవక్ గా విద్యార్థి దశలో ఏబివిపిలో క్రియాశీలకంగా పని చేస్తూ బిజెపిలో యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్‌గా మండల అధ్యక్షులు పని చేశారని అభినందించారు. ఈ సందర్భంగా పెదమాం భరత్ మాట్లాడుతూ బిజెపిలో కష్టపడి పని చేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని తన నియమాపకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని

## మేళ్లవాయి అంగన్‌వాడీలో పోషణ పక్షం



**ప్రజాపక్షం/నాంపల్లి;** మండల పరిధిలోని మేళ్లవాయి అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపివో లావణ్య మాట్లాడుతూ చిరుధాన్యాలతో సంపూర్ణ అరోగ్యం వాటి ప్రాముఖ్యతను గురించి గర్భిణిలు, బాలింతలు తెలిపారు. అనంతరం చిరుధాన్యాల వంట ప్రదర్శన మరియు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ డా. దత్తాత్రేయ, విజయలక్ష్మి, సూపర్‌వైజర్, ఏఎన్ఎం రేణుక, పంచాయతీ సెక్రటరీ సయ్యద్ బాబా, అంగన్‌వాడీ టీచర్స్ స్వప్న, సుగుణ, రజిత, జయమ్మ, ఆయాలు, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వృద్ధురాలు మృతి

**ప్రజాపక్షం/దేవరకొండ:** కారు ఢీకొని వృద్ధురాలు మరణించిన ఘటన ఆదివారం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బైక్‌ను తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న పాదాచారుల పైకి కారు దూసుకెళ్లడంతో నెమలిపూర్ తండాకు చెందిన వృద్ధురాలు రమావత్ నీరి(70) అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు కాగా అందులో ఒక మహిళకు సిరియస్‌గా ఉంది. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చంద్రయ్య మృతి పట్ల జెడ్పిచైర్మన్ సంతాపం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** భువనగిరి పట్టణానికి చెందిన చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ తాదూరి చంద్రయ్య శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ఆదివారం మృతుని నివాసానికి వెళ్లి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డొప్ప వెంకటేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాదూరి బిక్షపతి, తాదూరి చంద్రయ్య, ఐచ్చు వెంకటేష్, సుభాష్ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించాలి

**ప్రజాపక్షం/ మోత్కూర్:** భువనగిరి పార్లమెంటు టికెట్ తీన్మార్ మల్లన్నకు కేటాయించాలని తీన్మార్ మల్లన్న టీం మోత్కూరు మండల కోకన్వీనర్ చెడె ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నకు భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల కోసం నిరంతరం శ్రమించి అనేక కేసులు పెట్టి, భయపెట్టే ప్రయత్నం చేసిన భయపడకుండా పోరాటాలు చేసి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు పాత్ర పోషించారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో స్థానికుడైన తీన్మార్ మల్లన్నకి భువనగిరి పార్లమెంట్ టికెట్ కేటాయించినట్లయితే అత్యధిక మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయి అన్నారు.

## స్వీపర్ యాదయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** అనారోగ్యంతో మృతి చెందిన మండల పరిషత్ కార్యాలయ స్వీపర్ ఎలిమినేటి యాదయ్య పార్థీవ దేహానికి స్థానిక ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. యాదయ్య సేవలను గుర్తు చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల ఎంపిడిఓ కార్యాలయంలో సూపరిండెంట్‌గా విధులు నిర్వహించిన జ్ఞానప్రకాష్, ప్రస్తుత సూపరిండెంట్ జాకబ్ మార్టిన్, రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి తదితరులు ఉన్నారు.

## అవినీతి, అక్రమాలు చేసేందుకే రాజకీయాల్లోకి వస్తున్నారు



**ప్రజాపక్షం/ మర్రిగూడ:** ప్రస్తుత రాజకీయ పార్టీలకు అవినీతి చేయటం, లంచాలు తీసుకోవటం, ప్రజల సంపదను దోపిడీ చేయటం ఒక అలవాటుగా మారిందని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల సమయంలో అక్రమంగా గెలుపొంది అభివృద్ధి పేరుతో ఇతర దేశాల బ్యాంకుల్లో అప్పులు చేసి ఇష్టానుసారంగా ఖర్చు చేసి అవినీతికి పాల్పడుతూ వివిధ రకాల కుంభకోణాలు చేస్తూ ప్రజల స్వేచ్ఛను, స్వతంత్రాలను, హక్కులను హరిస్తూ ప్రజలను అప్పుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఈసారి జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎలాంటి అవినీతి అక్రమాలు లేనటువంటి నీతి నిజాయితీగల వ్యక్తులను పార్లమెంటుకు పంపించాలని కోరారు.అందులో భాగంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం చేపడుతున్నామని తెలియజేశారు.

# యువత వ్యాపారంలో ఎదగాలి..



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** యువత వ్యాపారంలో ఎదగాలని పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నరేష్ మోటార్ సర్వీసింగ్ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. హైడ్రాలిక్ సిస్టమ్‌తో పాటు నూతన సదుపాయాలు కల్పించి మోటార్ సర్వీసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, బొడ్డుపల్లి శంకర్, బూడిద వెంకటయ్య, బూడిద మల్లేష్‌యాదవ్, దాచేపల్లి నరేందర్, కుమార్, గిరి, ఏ. రాము, యజమాన్యం బొడ్డుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణానికి చెందిన టిటిడి బోర్డు సభ్యుడు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్యలు ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్యలు ఎన్నిక కావడం పట్ల ఆదివారం హుజూర్‌నగర్, కోదాడకు చెందిన పుర ప్రముఖులు ఇరువురిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కె.లక్ష్మీ నారాయణరెడ్డి,అల్లం ప్రభాకర్‌రెడ్డి,ఈదుల్గంటి సుబ్బారావు,వంగవీటి రామారావు, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, పులిచింతల వెంకటరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, పశ్య రవీందర్‌రెడ్డి, గుండా రాంరెడ్డి, చింతలపూడి కరుణాకర్, ప్రసాద్, విజయ్, దేవరం సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

## 28న కనకదుర్గ అమ్మవారి ధ్వజస్తంభ, విగ్రహ ప్రాణ ప్రతిష్ట

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 9వ వార్డు ప్రకాశ్‌నగర్‌లో కనకదుర్గ అమ్మవారి ధ్వజస్తంభ, విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఆదివారం రవీంద్రనగర్‌లోని వైదేహి వెంచర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆహ్వానపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఐల వెంకన్న, తెలుకుంట్ల శేఖర్, మాజీ కౌన్సిలర్ బావండ్ల పాండు, ఆంజనేయులు, వార్డు పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర లేఖనంలో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** ఇటీవల అమర్ ఆర్ట్ అకాడమి నెల్లూరు వారు నిర్వహించిన ఆల్ ఇండియా చిల్డ్రన్ ఆర్ట్ కాంటెస్ట్‌లో విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు ఎం.అద్వైత, పి.ఆర్య, రిత్విక్‌రెడ్డిలు వేసిన చిత్రాలకు బంగారు పతకాలు లభించినట్లు, పది మంది విద్యార్థులకు మెరిట్ అవార్డులు, సర్టిఫికెట్లు లభించాయని చిత్రకారుడు ఇనుగుర్తి విజయ్‌కుమార్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## కరువు కాటకాల నుంచి ప్రజలను రక్షించాలని ప్రార్థనలు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** పాడిపంటలతో ప్రజలందరు సుఖంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం చైర్మన్, పాస్టర్, సామాజికవేత్త ధీరావత్ హన్మానాయక్ అన్నారు. గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని ఆదివారం మట్టల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళి సుఖసంతోషాలతో జీవించాలని ఉపవాస దీక్షలు చేపడుతున్నామని చెప్పారు. మానవుల రక్షణ, ప్రపంచ శాంతి కోరుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశామన్నారు. కరువు కాటకాల బారిన ప్రజలు పడకుండా చూడాలని ఏసును ప్రార్థించినట్లు చెప్పారు. మానవాళి మనుగడ కోసం క్రీస్తు బోధనలను స్మరించుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి వైన్స్‌లో దొంగతనం

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** షటర్‌ను ధ్వంసం చేసి వైన్స్‌లో దొంగతనం జరిగిన సంఘటన యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని దుర్గ వైన్స్‌లో శనివారం ఒంటిగంట ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి సుమారు నాలుగు లక్షల రూపాయల నగదును ఎత్తుకెళ్లినట్టు తెలిపారు. వైన్స్ సిబ్బంది ఆదివారం షాపు దగ్గరికి వచ్చేసరికి షట్టర్ ఓపెన్ చేసి ఉండని సిబ్బంది వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని క్లూస్ టీంతో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తక్యుద్దీన్ తెలిపారు.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిని గెలిపించాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** భువనగిరి లోకసభ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ కోరారు. బీఆర్ఎస్ మండల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500, రెండు లక్షల రుణమాఫీ ఇప్పటివరకు అందని రైతుబంధు, రాష్ట్రంలో కరెంటు కోతలు పంటలు ఎండిపోయి రైతులు బాధపడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అదేవిధంగా ఉద్యమ నాయకుడు అయిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకన్న గౌడ్, మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మాజీ రైతుబంధు జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, మాజీ మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, మండల సీనియర్ నాయకులు సోలిపురం ఉపేందర్ రెడ్డి, సోలిపురం రామ్ రెడ్డి, కోరే బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి ధ్వజారోహణం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం లక్ష్మీనారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రభోదకి అగ్ని ప్రతిష్ట హోమం, బలిహరణం, గరుడ ముద్ద నివేదన హారతి, దేవతా ఆహ్వానం, భేరి పూజ వంటి కైంకర్యాలను వైష్ణవ సాంప్రదాయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు బారులు తీరి స్వామిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీత శ్రీరాములు, రావుల మోహన్ రెడ్డి, కర్నాటి బాలసుబ్రమణ్యం, కుడికాల బాల నరసింహ, కుడికాల రామ్ నరసింహ కేసారం బాల్ రెడ్డి, ఏనుగు మహిపాల్ రెడ్డి, బొడిగె లింగం, చేరాల వెంకటేశం, ఆలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా చొక్కా రెడ్డి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా మేకల చొక్కా రెడ్డిని నియమిస్తూ ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ, పోచంపల్లి మండల అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్, పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్‌లు ఆయనకు అభినందనలు తెలిపారు.

## బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా అజయ్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నేరెళ్ల అజయ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాఖీ నియామకపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు తనవంతుగా కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు నూకల నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం కు కృతజ్ఞతలు తెలిపారు.